"ఆడదానికి నగలపట్ల మోజున్నంతనే సరికాదు. వాని గురించి ప్లాన్లు వెయ్యటం, వస్తువులు అమర్చుకోవడం, అలంకరించుకు కులకటం కాదు. వాటిపట్ల తగిన జాగ్రత్త, గుర్తింపు అవసరం" చిందులు త్రొక్కుతున్నాడు శ్రీనివాస్.

మంగ అపరాధిలా తల వంచి నిలబడి వుంది

# పుణ్యతీర్థం

"రాళ్ళ నెక్లెస్ కావాలని ఎన్నాళ్ళుగా కోరుతున్నావు. మన పెళ్ళై ఇవాల్టికి పది సంవత్సరాలు. మొదటి మ్యారేజీ యానివర్సరీ నుంచీ నన్ను వేధించుతూనే వున్నావు. ఎలాగో కూడబెట్టి ఎనిమిదేళ్ళకు చేయించగల్గాను. ప్చ్! ఏం లాభం! సంవత్సరమైనా పెట్టుకున్నావు కాదు." తిట్టుకుంటున్నాడు శ్రీనివాస్.

ఎంత ప్రయత్నించినా మంగకు నోరు పెగిలి మాట రావటం లేదు. అతడంటున్న మాటల్లో ఒక్కక్షరం కూడా అబద్ధంలేదు. పదేళ్ళ వయసు నుంచి తనకు నెక్లెస్‌పై మోజు ప్రారంభమైంది. తమ ప్రక్కింటి పంచాయితీ ఆఫీసర్ గారి భార్య పెట్టుకుంటే చూసింది. ఆ రోజు నుంచీ తన పసి మనసులో కోర్కె దినదినాభివృద్ధి చెందసాగింది. పచ్చలు. కెంపులు వరుసగా పొదిగి మధ్య మధ్య తెల్లని ముత్యాలు గుచ్చిన ఆ నెక్లెస్ నల్లని ఆవిడ మెడలో గర్వంగా మెరుస్తుంటే తెల్లని తన మెడలో దానికే ప్రత్యేక అందం వస్తుంది. అని మురిసిపోయింది.

మధ్య తరగతి కన్నా ఒక మెట్టు క్రిందనున్న సంసారం కావటం పుట్టుక నుంచీ తల్లి వివేకం. సౌమ్య సౌహార్ద్రతలన్న ఉగ్గుపాలతో రంగరించి పోయటంతో తన కుటుంబ ఆర్థిక స్థితిని అకళింపు చేసుకున్న మంగ తల్లిని నోరు తెరచి అడగలేకపోయిందిగానీ నెక్లెస్ మీద మోజు మాత్రం పోలేదు.



# వినాయకచవితి వంటలు

## కొబ్బరి కుడుములు

**కావలసిన వస్తువులు :**

కొబ్బరి కాయలు-2. పాలు-అరలీటరు. బియ్యపుపిండి- అర్ధ శేరు. పంచదార- 100 గ్రాములు. బెల్లం ముప్పావు కిలో.

**చేసే విధానం:**

కొబ్బరి కాయలు కొట్టి కోరుకుని.బెల్లం తరిగి రెండింటిని ఒక గిన్నెలో వేసి అర కప్పు నీళ్ళు పోసి స్టౌ మీద పెట్టి కొబ్బరి పూర్ణం తయారుచేసుకోవాలి.

వేరే పాత్రలో పాలు పోసి చక్కెర కలిపి స్టౌమీద పెట్టి బియ్యపుపిండిపోస్తూ కలియ బెట్టాలి. గట్టిపడిన తర్వాత రెండుచెంచాలు నెయ్యివేసి బాగా కలిపి దించాలి.

చల్లారాక నిమ్మకాయంత వుండ తీసు కొని చేతికి నూనె రాసుకుని అప్పచ్చిలా పల్చగా వత్తి మధ్యలో కొబ్బరి పూర్ణం పెట్టి చుట్టూ ముయ్యాలి. అలా అన్నీ చేసి పెట్టుకుని ఆవిరిలో వుడకబెట్టి తీయాలి.

## మసాలా ఉండ్రాళ్ళు

**కావలసిన వస్తువులు :**

రాగులు (వరి)- 100 గ్రాములు. ఉప్పుడు బియ్యం-100 గ్రాములు. వేరు శనగపప్పు-50 గ్రాములు. వేయించిన శనగపప్పు-50 గ్రాములు. మిరపకారం-1 స్పూను. నూనె-2 స్పూన్లు. ఆవాలు. ఉప్పు. ఇంగువ తగినంత. కరివేపాకు. కొత్తిమిర - కొంచెం.

**చేసే విధానం :**

ముందుగా ధాన్యాలను శుభ్రపరచి అన్ని టినీ కలిపి పిండి చేసుకోవాలి. రెండు కప్పుల నీటిని మరగనిచ్చి అందులో పిండిని వేసి ఇంగువ. మిరపకారం. ఉప్పు చేర్చి బాగా కలియబెట్టాలి. ఆరిన తర్వాత చిన్నచిన్న వుండలుగా చేసుకొని ఆవిరిలో ఉడకబెట్టాలి.

మూకుడులో రెండు స్పూన్లు నూనె పోసి మరిగిన తరువాత ఆవాలు పోపువేసి ఉడికిన వుండలను అందులోవేసి కలియబెట్టితీయాలి.

—ఎస్. ప్రేమకుమారి. హైదరాబాద్

భర్త మున్సిపల్ ఆఫీస్‌లో గుమాస్తా. ఎల్డీసీ జీతం ఎంతో పదవ తరగతి వరకూ ఉచిత విద్యను సద్వినియోగపర్చుకున్న మంగకు గుర్తింపు అయినా తన కోర్కెని మాత్రం చంపుకోలేకపోయింది. సంవత్సరం తిరిగిన సంసార జీవితంలో తొలి మోజులు. మొహమాటాలు తీరి సంప్రదింపుల ఘట్టం ప్రారంభమైన తర్వాత ఒక సారి జమా ఖర్చులు అంచనాలు జరిగే టప్పుడు భర్తతో తన కోర్కె బయట పెట్టింది.

భార్య మోజుకు మొదట నిర్ఘాంత పోయాడు శ్రీనివాస్. ఒక సామాన్య గృహిణికి ఇంత పెద్ద కోరికా! స్త్రీ బుద్ధి పోనిచ్చుకుంది కాదుఅనుకున్నాడుమొదట. కానీ మంగ కాపురానికొచ్చిన ఇన్ని రోజు లకు తొలిసారిగా అడిగిన వరం. అదికూడా వెంటనే కావాలని వేధించటంలేదు. మనకు అనుకూలమైన ఆర్థికస్థితి ఏర్పడినప్పుడు చేయించి పెట్టండి. అందుకు నా సహకారం వుంటుంది" అని చెప్పింది మృదువుగా.

అణది సర్దుబాటుగా. అర్థం చేసుకునే రీతిలో కోరికల్ని వెల్లడించుకుంటే వివేక వంతుడైన ఏమగవాడూ తిరస్కరించలేడు. త్రోసిపుచ్చలేదు. మంగలో ఇంకో ప్రత్యేక గుణం కూడా అతణ్ణి ఆకట్టుకుంది. తనేం తెస్తున్నాడో. ఆమె ఏం వండుతుందో. ఇద్దరూ కల్సి ఏంతింటారో వారిద్దరికీ తప్ప మరొకంటికి తెలియదు. కనీసం ఇది కావాలి. అవి లేలేదు అనికూడాఅనదు. వున్నంతలో సరిపెట్టుకునే తత్వం. అసంతృప్తిని వెల్ల డించక చిర్నవ్వుతో మెలిగే ప్రవర్తన అతణ్ణి ఆకట్టుకుంది.

ఒక భార్యగా తన భర్తని ఒక కోరిక కోరటం ఆవిడ తప్పు కాదు. దాన్ని తీర్చ లేకపోవటమూ తన తప్పు కాకపోయినా సర్దుబాటుకు అంగీకరించటం ధర్మం.

"ఎలా సర్దుకోగలమంటావు మంగా!" అనడిగాడు చిర్నవ్వుతో.

సహృదయంతో జవాబిచ్చింది మంగ. "ప్రతి పండగకూ క్రొత్త బట్టలు వద్దు. ప్రస్తుతం నెలకు రెండు మూడు సినిమాలు చూస్తున్నాం. తరచుకు పదీ పరకా వదుల్తాన్నాయి. పరస్పరావగాహనతో మన స్వంతృప్తితో వున్నప్పుడు అలాంటి సరదాలు బాధించవు. మీరు ఆఫీస్‌కు వెళ్తారు గనుక కోలీగ్స్‌తో తప్పని సరైతే మాత్రం మానకండి. నా కోర్కె కోసం పిసినారి అన్పించుకోవటం నేను భరించలేను. నాల్గు జతల బట్టలు మీరు వాడుతుందురుగాని"

కోర్కెలు కల్గటం కాదు. వాటిని సరైన పద్ధతిలో తీర్చుకునే ఉపాయాలు. ఏర్పరచు కునే అవకాశాలు అందరకూ సాధ్యంకాదు. అది కూడా ఒక రకమైన వ్యక్తిత్వమే. నిష్ఠూరాలు. అలకలు. అసంతృప్తులూ లేక ఇలా సౌమనస్యంగా వివరించు కోవటం కూడాప్రత్యేక వ్యక్తిత్వమే!

ఆ రోజునుంచీ మంగకన్నా పొదుపుగా. క్లుప్తంగా ఖర్చులు కుదించుకుంటూ డబ్బు మిగల్చటం మొదలుపెట్టాడు. మంగ సరే సరి. ప్రతి పైసకూ బడ్జెట్ వేసేది. ఒక సారి శ్రీనివాస విసుక్కునేవాడు. "మరీ అంత పిసినారివి కావద్దు మంగా! కడుపు నిండా తిని. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విలాసాలు. వినోదాలు తగ్గించుకుంటే అది పొదుపు అన్పించుకుంటుంది" అని.

మంగ హాయిగా నవ్వేసేది. "నాకు ఎలాంటి అసంతృప్తీ లేదు. మీరు మాత్రం నాకోసం దయచేసి పిసినారి అన్పించుకో వద్దు. సాటివారిలో. నేను విని భరించలేను. నా కోర్కెనైనా చంపుకుంటాను గానీ మిమ్మల్ని అల్లరి పెట్టలేను" అంది.

నిజంగా ఒకటి రెండు సందర్భాల్లో తోటివారు 'పిసినారి'అన్నా శ్రీనివాస్ బాధ పడలేదు. మంగ మంచితనం వాటిని తృణ ప్రాయంగా త్రోసివేయించింది.

బంగారం ధర ఆకాశాన్నంటే కాలంలో కనీసం నాల్గు సవరసుల బంగారం. వజ్రాలు. కెంపులు. ముత్యాల ధరలు అన్నింటినీ సమ కూర్చుకుని నెక్లెస్ అమర్చుకునేసరికి ఎని మిది సంవత్సరాలుపట్టింది.ఆ నెక్లెస్ కోసం ఎంత జాగ్రత్త పడ్డారంటే మంగ ఎక్కువ రోజులు పుట్టింట గడిపిన సందర్భాలు అనేకం. ఇకపిల్లలవిషయం సరేసరి.దశాబ్ద వైవాహిక జీవితానికి ఫలితం ఇరువురి అన్యోన్యత మాత్రమే.

మంగ కోరికఫలించి నెక్లెస్ మెడలోవేసు కున్న రోజున. ఆమెఆనందం వర్ణనాతీతం. నిర్వచనాతీత కృతజ్ఞత కదులాడింది ఆమె కనులలో భర్తపట్ల శ్రీనివాస్ గర్వపడ్డాడు. భార్య కనీస కోర్కెను తీర్చిన భర్తగా గర్వం. ఆమె సౌందర్యాన్ని ఇనుమడింప జేసిన ఆ ఆభరణపు ప్రత్యేకత అతణ్ణి పరి పూర్ణ సంతృప్తుణ్ణి చేశాయి.

ఆ శుభ సమయంలో మంగ మరో చిన్న కోర్కె బయటపెట్టింది-తామిద్దరూ ఒకసారి దైవదర్శనం చేసుకుందామని శ్రీనివాస్ వెంటనే అంగీకరించాడు. కారణం నెక్లెస్ కని దాచిన డబ్బులో ఇంకా మిగిలివుంది.

ఇన్నాళ్ళ పొదుపులో నిజానికి తాము అందుబాటులోవున్న కనీస సరదాల్ని కూడా తీర్చుకోలేదు. అందునా తీర్థయాత్ర. పుణ్యక్షేత్ర సందర్శన.

నెక్లెస్‌కు ఎనిమిది సంవత్సరాలు పడితే. అంత ఆలస్యం కాకపోయినా దాదాపు సంవత్సరం పట్టింది తీర్థయాత్ర చేయటం. ఇద్దరూ కల్సి పుణ్యతీర్థాన్ని ఎంపిక చేసుకున్నారు. శుభ ముహూర్తాన్నే బయలుదేరారు. మంగ మెడలో నెక్లెస్ ప్రత్యేకం కనిపిస్తోంది. మంగ నగని ధరించి మురిసిపోతుంటే ఇనుమడించిన ఆమె సౌందర్యానికి తన సమర్థతతో భార్యకోర్కె తీర్చగల్గానన్న సంతృప్తికి శ్రీనివాస్ సంబరంతో తలమున్కలవుతున్నాడు.

దైవ దర్శనం పూర్తయింది. చుట్టు ప్రక్కల ప్రతిష్ఠించబడిన పరివార విగ్రహాల్ని దర్శిస్తున్నారు దంపతులు. ఇక ఈ రాత్రికి తిరుగు ప్రయాణం. శక్తికొలదీ చిన్న చిన్న వస్తువుల్ని సమకూర్చుకుని కొండ దిగుతున్నారు. మెల్లగా కడసారిగా మరోసారి నృసింహస్వామిని దర్శించుకుందాం అన్నట్లు ఒకసారి వెనుదిరిగి చేతులు జోడించిన మంగ ఉలిక్కిపడింది. మెడలో బరువుగా తన ఉనికిని తెల్పుకునే నెక్లెస్ లేదు. కెవ్వుమంది. వెంటనే "అమ్మా! నా నెక్లెస్ కన్పించటం లేదు." అంటూ

## చిటుకులు



### వినాయకుడి పెండ్లి


పెండ్లి సంగతులు మాట్లాడుకోటానికి
పిల్లతండ్రి కైలాసం చేరాలంటే దానికి
ఎవరొప్పుకుంటారు? చర్చదేనికి
కష్టమే గణపతికి పెండ్లి కుదరటానికి.

—భండారు పర్వతాలరావు

అంతే! జనమంతా గుమిగూడారు. శ్రీనివాస్ మండిపోయాడు. ఇన్నాళ్ళ కష్టం. శ్రమ ఒక్కక్షణంలో పోయింది ఓర్పు హద్దులు దాటితే పశుప్రవృత్తిని. వ్యక్తిత్వాన్ని సహితం విస్మరిస్తుంది అతడు కోపంగా మంగపై అరవడం ప్రారంభించాడు.

మంగ తల భూమిలోకి కృంగిపోతోంది. ఎన్ని సంవత్సరాలుగానో పెంచుకున్న కోర్కె. కొన్ని సంవత్సరాలు పడిన కష్టం వృధా అయినందుకుంటే - అంతమందిలో భర్త సహనం కోల్పోయి అలగా జనం వాడిలా అరుస్తుంటే తల కొట్టేసినట్లుగా వుంది. తనేమైనా పసిపాపా? నిర్లక్ష్యంగా వుండటానికి తన ప్రాణంకన్నా విలువైనది నెక్లెస్ అన్న విషయం అతడెరుగడా? అసలు తనెంత జాగ్రత్తగా వుంది. అయినా ఈ దొంగతనం ఎలా జరిగింది. భుజాలపై ఇంతవరకూ చిన్న స్పర్శకూడా లేదే! అతడెవరో గొప్ప తెలివైన గజదొంగై వుంటాడు ప్చ్! దురదృష్టవంతుల్ని ఎవరు బాగుపర్చగలరు.

"చాలు నిర్వాహం! ఇక పద!" శ్రీవాస్ అంతమందిలో పరువు తీసింది గాక కుక్కని విసుక్కున్నట్లు కసురుకుంటుంటే జీవచ్ఛవంలా కదుల్తున్న



దల్లా ఉలికిపడింది." అదిగో! ఆ కొమ్మ చివర కోతి చేతిలో వ్రేలాడుతోంది.నెక్లేస్" సంబరంగా అరిచింది మంగ.

ఒక్కసారిగా అందరి దృష్టి అటు తిరిగింది. నిజంగా కోతి చేతిలో నెక్లెస్! అన్నట్లు ఇంతకు మునుపు గుడి వాకిట్లో తన కొంగుపట్టుకుంది కోతి. తను భయంగా విడిపించుకుంది బలంగాలాక్కుని. అప్పుడు కొంగు వెంట జారి వుంటుంది.

"చెట్టు చుట్టూ పెద్ద పెద్ద కంచెలున్నాయి. అవి విసిరినా ప్రయోజన ముండదు. ఆ కంచెల్ని కొట్టించినా క్రింద లోతు తెలియని అగాధాలు" అంటున్నారెవరో!

నిస్సహాయంగా నిశ్చేష్టురాలై చూస్తుండి పోయారు. భార్యాభర్తలు ఎవరికూ ఏం చెయ్యాలో తోచని స్థితి. కొన్ని క్షణాలు భారంగా దొర్లాయి. వస్తువుని వదులుకోలేని బెంగ.

"చూడండి.బాబూ! శ్రీనివాస్ చటుక్కున కళ్ళు త్రిప్పాడు ఆగంతకుడు సంశయంగా చూస్తున్నాడు." మీరు ఏమీ అనుకోకపోతే ఒక్క ఇరవై రుపాయలు మాని కావనుకోండి. మీ వస్తువు సురక్షితంగా మీకు చేర్తుంది!" అన్నాడు అతడి ముఖంలోకి చూస్తూ.

అందరకూ సంభ్రమంగా వుంది. ఇలిదేం కోతులాన్నాడించేవాడుకాదు.ఎక్కడో చూసిన గుర్తు. ఎక్కడ? అవును. అన్నట్లు దేవస్థానం ఆఫీసలో ఏదో వ్రాసుకుంటు న్నాడు. కాను వారితో మాట్లాడుతున్నాడు. నుదుట పెద్దగా నామం. చిన్న పిలక. పట్టు పంచె.

"పోయినది పోగా ఇదేమిటి?" విసుక్కు న్నాడు శ్రీనివాస్.

"పదిలో పదకొండు. వేయిపోగాలేంది. పసుల రక్షిస్తాయా! ఇచ్చిచూడండి." అన్నా రెవరో? అదే మాట మంగ పెదవిదాకా వచ్చిందిగానీ. శ్రీనివాస్ వాలకం ఇంత వరకూ కన్పట్టినది భరించింది గనుక ధైర్యం చెయ్యలేకపోయింది.

జనానికి కుతూహలంపెరిగితే వసుగురిలో తన వసువుకు సంబంధించింది గదానని తప్ప దన్నట్లు జేబులోనుంచి ఇరవై రూపాయల నోటు తీసిచ్చాడు శ్రీనివాస్. దాన్నందు కున్న అతడు ఆ చెట్టు దిక్కుగా వెళ్ళి పొద చాటుకు వెళ్ళాడు. మాయమయ్యాడు. అందరూ ఊపిరి బిగపట్టి చూస్తున్నారు. ఏం చేస్తుందాని. కొన్ని క్షణాల కుతూహలం తర్వాత కోతి మెల్లగా చెట్టు దిగి వచ్చింది. చేతిలో నెక్లెస్ భద్రంగా వుంది. సరాసరి మంగ దగ్గరకు వచ్చి ఆమె ముందు వుంచింది. విజాయితీ పరుడైన మిత్రుడిలా.

అందరూ చప్పట్లు చరిచారు ఆనందంగా కోతి చర్యకు. సంబరంగా మెచ్చుకోసాగారు శ్రీనివాస్ భార్య చేతిలోని నెక్లెస్ లాక్కు న్నాడు ఆనందంగా. ఒక్కరాయి చెదర లేదు. చక్కగా వుంది.

సాక్షాత్తు నరసింహమూర్తే ఈ రూపంలో వచ్చినట్లయింది. న్యాయమైన సొమ్ము దైవం స్వయంగా తెచ్చిచ్చాడు. జనం కోతికి దణ్ణం పెడ్తున్నారు. నామాల వ్యక్తి గర్వంగా బయటకు వచ్చాడు.

మంగ జాగ్రత్తగా చూస్తోంది కోతికేసి. నామాల వ్యక్తి దగ్గర క్షణం ఆగి చకచకా మెట్లు ఎక్కి. గాలిగోపురం చేరుకుంది కోతి. దాని చర్యకు కొయ్యబారిన మంగ భర్త పిల్చేంతవరకూ తేరుకోలేకపోయింది.

